డెడ్ లైన్
ఆగస్టు 15

4 లో

www.aksharadarbar.com

శుక్రవారం 19, జూలై 2024

అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక : 141 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

మట్టి ముడుపులు!

ఇటీవలికాలంగా చెరువుల్లోని మట్టికి డిమాండ్ విపరీతంగా పెరిగింది. ఇటుక బట్టీల కోసం, ఇతర అవసరాల కోసం కాంట్రాక్టర్లు చెరువుల్లో మట్టి తవ్వకాలు చేపడుతున్నారు. ఇందు కోసం ముందుగా నీటి పారుదలశాఖ కార్యనిర్వాహక ఇంజినీర్ (ఈఈ)కి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. మైనింగ్, ఇరిగేషన్, జీఎస్టీ, ఇతర ట్యాక్స్ లు కలుపుకొని క్యూబిక్ మీటర్‌కు సుమారు రూ. 170 చొప్పున డీడీ రూపంలో ప్రభుత్వానికి చెల్లించాలి. దీంతోపాటు స్థానిక గ్రామ పంచాయతీ నుంచి తీర్మానం, తహసీల్దార్ నుంచి ఎన్వోసీ లభించాకే ఇరిగేషన్ కు చెందిన సంబంధిత డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) నుంచి అనుమతులు పొంది మట్టి తవ్వకాలు చేపట్టాల్సి ఉంటుంది. కొందరు కాంట్రాక్టర్లు నామ్‌కేవాస్తేగా దరఖాస్తు చేసి అధికారులకు రూ.లక్షల్లో ముడుపులు ముట్టజెప్పుతూ అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. అయితే కాంట్రాక్టర్లు ఇచ్చిన ముడుపుల్లో ఇరిగేషన్ అధికారుల మధ్య పంపకాల్లో తేడా వచ్చి ఇద్దరి మధ్య పంచాయితీకి దారితీసిన ఘటన ఒకటి తాజాగా వెలుగులోకి వచ్చింది. చింతగట్టు కేంద్రంగా పని చేస్తున్న హనుమకొండ జిల్లాలోని ఒక ఇరిగేషన్ డివిజన్ కార్యాలయంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

- అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి :

- చెరువుల్లో మట్టికి పెరిగిన డిమాండ్
- అధికారులను సంప్రదిస్తున్న కాంట్రాక్టర్లు
- డీల్ కుదిరిన తర్వాత అనుమతులు
- గడువు, సమయం బేఖాతరు.. పర్మీషన్‌కు మించి ఎక్కువ మట్టి తరలింపు
- పెద్ద మొత్తంలో చేతులు మారుతున్న ఆమ్యామ్యాలు
- తాజాగా ఓ డివిజన్ లో ముడుపుల పంచాయతీ
- రూ. 25 లక్షలకుపైగా వసూలు చేసిన ఓ టెక్నికల్ డీఈఈ
- విషయం తెలియడంతో ఈఈ, డీఈఈకి మధ్య లొల్లి
- ఇరిగేషన్ డిపార్ట్ మెంట్ లో చర్చనీయమైన వ్యవహారం

2 లో

గోదావరి పరవళ్లు..

- కాళేశ్వరం వద్ద నిండుకుండలా మేడిగడ్డ బ్యారేజ్
- లోతట్టు ప్రాంతాల ప్రజలకు అధికారుల హెచ్చరిక
- వరదలకు ప్రాజెక్టు ఆగేనా?
- మరమ్మత్తులు చేసిన చోటే మరింత కుంగినట్లు అనుమానాలు

4 లో

మైలారం వద్ద ఇండస్ట్రియల్ పార్క్

ఈనెల 21న శంకుస్థాపన - ఎమ్మెల్యే గండ్ర

3 లో

ఆగస్టు 3న అమెరికాకు
సీఎం రేవంత్ రెడ్డి

- వారంపాటు యూఎస్ లోనే రేవంత్ బృందం..
- పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా పర్యటన

2 లో

అందాల బొగత

- ఉప్పొంగి ప్రవహిస్తున్న జలపాతం
- కనువిందు చేస్తున్నప్రకృతి అందాలు
- పర్యాటకులతో సందడే సందడి

కొద్ది రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో ములుగు జిల్లా వాజేడు మండలంలోని చీకుపల్లి అటవీ ప్రాంతంలోని తెలంగాణ నయాగర బొగత జలపాతం ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీంతో పర్యాటకులు భారీగా తరలివచ్చి జలపాతాన్ని సందర్శించి సందడి చేస్తున్నారు.

- అక్షర దర్బార్, వాజేడు

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

మట్టి

- చెరువుల్లో మట్టికి పెరిగిన డిమాండ్
- అధికారులను సంప్రదిస్తున్న కాంట్రాక్టర్లు
- డీల్ కుదిరిన తర్వాత అనుమతులు
- గడువు, సమయం బేఖాతరు.. పర్మీషన్‌కు మించి తరలింపు
- పెద్ద మొత్తంలో చేతులు మారుతున్న ఆమ్యామ్యాలు
- తాజాగా ఓ డివిజన్ లో ముడుపుల పంచాయతీ
- రూ. 25 లక్షలకుపైగా వసూలు చేసిన ఓ టెక్నికల్ డీఈఈ
- విషయం తెలియడంతో ఈఈ, డీఈఈకి మధ్య లొల్లి
- ఇరిగేషన్ డిపార్ట్ మెంట్ లో చర్చనీయమైన వ్యవహారం

ముడుపులు!

అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి :

ఇటీవలికాలంగా చెరువుల్లోని మట్టికి డిమాండ్ విపరీతంగా పెరిగింది. ఇటుక బట్టీల కోసం, ఇతర అవసరాల కోసం కాంట్రాక్టర్లు చెరువుల్లో మట్టి తవ్వకాలు చేపడుతున్నారు. ఇందు కోసం ముందుగా నీటి పారుదలశాఖ కార్యనిర్వాహక ఇంజినీర్ (ఈఈ)కి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అక్కడి నుంచి అనుమతులు పొందిన తర్వాతే చెరువుల్లో పనులు ప్రారంభించాల్సి ఉంటుంది. మైనింగ్, ఇరిగేషన్, జీఎస్టీ, ఇతర ట్యాక్స్ లు కలుపుకొని క్యూబిక్ మీటర్‌కు సుమారు రూ. 170 చొప్పున డీడీ రూపంలో ప్రభుత్వానికి చెల్లించాలి. దీంతోపాటు స్థానిక గ్రామ పంచాయతీ నుంచి తీర్మానం, స్థానిక తహసీల్దార్ నుంచి ఎన్వోసీ లభించాకే ఇరిగేషన్ కు చెందిన సంబంధిత డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) నుంచి అనుమతులు పొంది మట్టి తవ్వకాలు చేపట్టాల్సి ఉంటుంది. నిబంధనల మేరకు.. నిర్దిష్ట సమయం, నిర్దిష్ట గడువులోగా అనుమతిచ్చిన క్యూబిక్ మీటర్ల వరకు మాత్రమే తవ్వకాలు చేపట్టాల్సి ఉండగా కొందరు కాంట్రాక్టర్లు నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా మట్టిని తరలిస్తున్నారు. ఇందుకోసం నామ్‌కేవాస్తేగా దరఖాస్తు చేసి అధికారులకు రూ.లక్షల్లో ముడుపులు ముట్టజెప్పుతూ అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. అయితే కాంట్రాక్టర్లు ఇచ్చిన ముడుపుల్లో ఇరిగేషన్ అధికారుల మధ్య పంపకాల్లో తేడా వచ్చి ఇద్దరి మధ్య పంచాయితీకి దారితీసిన ఘటన ఒకటి తాజాగా వెలుగులోకి వచ్చింది. చింతగట్టు కేంద్రంగా పని చేస్తున్న హనుమకొండ జిల్లాలోని ఒక ఇరిగేషన్ డివిజన్ కార్యాలయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈఈకి తెలియకుండా ఓ టెక్నికల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డీఈఈ) కాంట్రాక్టర్ల నుంచి సుమారు రూ. 25 లక్షలకు పైగా వసూలు చేసినట్లు ప్రచారంలోకి రావడం ఇరిగేషన్ డిపార్ట్ మెంట్ లో చర్చనీయాంశమైంది.

టెక్నికల్ డీఈఈపై సీరియస్

నగరం, పట్టణాల చుట్టు పక్కల మండలాలు, గ్రామాల్లోని చెరువుల మట్టికి ఇటీవల గిరాకీ పెరిగింది. ఈ క్రమంలోనే కొందరు కాంట్రాక్టర్లు ప్రభుత్వ అనుమతులు తీసుకుంటూ ఇరిగేషన్ శాఖలోని అధికారులతో బేరం కుదుర్చుకుని నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా చెరువుల్లో మట్టి తవ్వకాలు చేపడుతున్నారు. హనుమకొండ జిల్లాలోని ఒక ఇరిగేషన్ డివిజన్ కార్యాలయం నగరంలోని చింతగట్టు కేంద్రంగా పని చేస్తుంది. దీని పరిధిలో మట్టి తవ్వకాల అనుమతి కోసం ఇటీవల కాంట్రాక్టర్లు ఈఈని సంప్రదించారు. తర్వాత ఈ కార్యాలయంలోని టెక్నికల్ డీఈఈని కలిసి ప్రాసెస్ మొదలు పెట్టారు. డీల్ కుదుర్చుకున్న టెక్నికల్ డీఈఈ సదర్ కాంట్రాక్టర్ల నుంచి రూ.లక్షల్లో ముడుపులను వసూలు చేసినట్లు సమాచారం. అయితే, ఈ ముడుపుల పంపకంలో తేడా రావడం అధికారులు ఇద్దరు మధ్య గొడవకు దారి తీసినట్లు తెలిసింది. మట్టి కోసం అనుమతులు పొందిన కాంట్రాక్టర్ల నుంచి ఈ డివిజన్ లో అన్నీ తానై వ్యవహరించిన సదరు టెక్నికల్ డీఈఈ కాంట్రాక్టర్ల నుంచి ఏకంగా రూ. 25 లక్షలు వసూలు చేసినట్లు సమాచారం. ఈ విషయం కాస్త ఆలస్యంగా ఈఈకి దృష్టికి వచ్చినట్లు తెలిసింది. వసూలైన ముడుపుల డబ్బు నుంచి రూ.4.50 లక్షలతో ఈ టెక్నికల్ డీఈఈ తమ డివిజన్ ఈఈని కలిసినట్లు సమాచారం. అప్పటికే పూర్తి సమాచారంతో ఉన్న ఈఈ రూ.4.50 లక్షలతో తన వద్దకు వచ్చిన డీఈఈపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. అంతేకాదు ఈ డబ్బు రిజెక్ట్ చేసి డీఈఈని మందలించినట్లు సమాచారం. వసూలు ఎక్కువగా చేసి లెక్క తక్కువగా చూపడం వల్ల ఇద్దరు అధికారుల మధ్య గ్యాప్ వచ్చినట్లు తెలిసింది. ఇది ఈఈ, డీఈఈ మధ్య పంచాయితీకి దారి తీసినట్లు సమాచారం. ఈ విషయం ఆనోటా ఈనోటా పాకడంతో ఇప్పుడు డిపార్ట్‌మెంట్‌లో చర్చనీయాంశమైంది. పంపకాల్లో తేడా వచ్చి అధికారుల నడుమ లొల్లి జరగడం పట్ల తోటి అధికారులు, సిబ్బంది విస్మయం వ్యక్తంచేస్తున్నారు.

గ్రూప్-2 వాయిదా

- పోటీ పరీక్షల మధ్య తక్కువ వ్యవధి నేపథ్యంలో సర్కార్ నిర్ణయం
- పోస్టుల సంఖ్య మరింత పెరిగే ఛాన్స్..
- డిసెంబర్‌లో పరీక్ష నిర్వహించే యోచన

అక్షర దర్బార్, హైదరాబాద్ : గ్రూప్–2 పరీక్షను వాయిదా వేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 7,8 తేదీల్లో నిర్వహించాల్సిన గ్రూప్–2 రాత పరీక్షను డిసెంబర్‌కు వాయిదా వేస్తూ ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. డిసెంబర్‌లో నిర్వహించనున్న గ్రూప్–2 రాత పరీక్షల తేదీలను త్వరలోనే వెల్లడించనున్నారు. పోస్టుల సంఖ్యను కూడా పెంచేందుకు సర్కార్ యోచిస్తున్నట్లు సమాచారం. వివిధ పోటీ పరీక్షల మధ్య వ్యవధి తక్కువగా ఉందని, ముఖ్యంగా డీఎస్సీ, గ్రూప్ 2 పరీక్షల మధ్య టైం గ్యాప్ తక్కువగా ఉన్నందున పరీక్షను వాయిదా వేయాలని అభ్యర్థులు గత కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నారు. గ్రూప్–2 వాయిదా తో పాటు పోస్టుల సంఖ్య పెంచాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్న సం గతి తెలిసిందే. కొద్ది రోజుల క్రితం టీజీపీఎస్సీ కార్యాలయాన్ని ము ట్టడించి తమ నిరసన వ్యక్తం చేశారు. దీంతోపాటు ఉస్మానియా యూనివర్సిటీ, అశోక్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్‌లో నిరుద్యోగులు పలు రకాలుగా ని రసనలు వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అభ్యర్థుల ఆందోళనను అర్థంచేసుకున్న ప్రభుత్వం గ్రూప్ –2 పరీక్షను వాయిదా వేస్తూ నిర్ణయం తీసు కుంది. మొత్తం 783 పోస్టుల భర్తీకి గ్రూప్–2 నోటిఫికేషన్ వెలువడింది. ఈ పోస్టులకు 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.

అభ్యర్థులతో భట్టి భేటీ..

గ్రూప్ – 2 అభ్యర్థులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎంపీలు మల్లు రవి, పోరిక బలరాం నాయక్ సచివాలయంలో సమావేశమై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా గ్రూప్– 2 పరీక్షలు వాయిదా వేయాలని అభ్యర్థులు కోరారు. నిన్న కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ గ్రూప్ –2 అభ్యర్థులతో భేటీ అయ్యారు. పరీక్ష వాయిదా విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సానుకూల ప్రకటన వచ్చేలా ప్రయత్నం చేస్తామని చెప్పారు. ఈక్రమంలోనే ఇవాళ ప్రభుత్వం అభ్యర్థులతో చర్చలు జరిపింది. అనంతరం పరీక్షలు వాయిదా వేసేందుకు నిర్ణయం తీసుకుంది.

ఆగస్టు 3న అమెరికాకు సీఎం రేవంత్ రెడ్డి

- వారంపాటు యూఎస్ లోనే రేవంత్ బృందం..
- పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా పర్యటన

అక్షర దర్బార్, హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన ఖరారైంది. ఈమేరకు సీఎంవో అధికారులు టూర్ షెడ్యూల్ రిలీజ్ చేశారు. ఆగస్టు 3న రాత్రి రేవంత్ రెడ్డి బృందం అమెరికా బయల్దేరనుంది. ఈ పర్యటనలో భాగంగా పలు కంపెనీల సీఈఓలు, పారిశ్రామికవేత్తలను సీఎం రేవంత్ బృందం కలవనుంది. వారితో చర్చించి రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురానున్నారు. డల్లాస్ తోపాటు ఇతర రాష్ట్రాల్లో రేవంత్ బృందం పర్యటన వారం రోజులపాటు కొనసాగనుంది. ఆగస్టు 11న రేవంత్ రెడ్డి అమెరికా నుంచి తిరిగి రానున్నారు. తెలంగాణలో పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ఈ పర్యటన కొనసాగనుందని అధికార వర్గాలు వెల్లడించాయి. పలు కంపెనీల సీఈవోలు, పారిశ్రామికవేత్తలను సీఎం కలిసి తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని కోరనున్నారు.

రుణమాఫీపై కాంగ్రెస్ నాయకుల సంబరాలు

సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం

అక్షర దర్బార్, మల్హర్ : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రుణమాఫీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి, మేనిపేస్టో చైర్మన్ దుద్దిళ్ల శ్రీదర్ బాబులు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం లక్ష రుణమాఫీ పథకాన్ని అమలు చేయడంపై రైతులు ఆర్థికంగా ఎదగాలని ఆనాడు మేనిఫెస్టో చైర్మన్గా శ్రీధర్ బాబు గారు ఉండి రైతు కష్టాలు తెలిసిన వ్యక్తిగా మేనిఫెస్టోలో రెండు లక్షల వరకు రుణమాఫీ అంశాన్ని పొందుపరచారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్న కూడా ఇచ్చిన మాట కోసం రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో బడితల రాజయ్య సింగల్ విండో చైర్మన్ ఇప్ప మొండయ్య జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు దండు రమేష్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మండల రాహుల్ మల్హర్ మండల్ యూత్ అధ్యక్షులు గడ్డం క్రాంతి తాడిచర్ల గ్రామ శాఖ అధ్యక్షులు కేసరపు చంద్రయ్య బూత్ కమిటీ అధ్యక్షులు ఇందారపు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎడ్లబండిపై ర్యాలీగా వస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

రుణమాఫీ దేశానికే రోల్ మోడల్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : రైతు రుణమాఫీ చేసి దేశానికే మన తెలంగాణ రాష్ట్రం ఒక రోల్ మోడల్ గా నిలిచిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం మంజూర్ నగర్ సింగరేణి ఏరియా ఆసుపత్రి నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా శ్రీ భక్తాంజనేయ స్వామి హనుమాన్ టెంపుల్ వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు, కాంగ్రెస్ నేతలతో పెద్ద సంఖ్యలో ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే స్వయంగా ఎడ్లబండి, ట్రాక్టర్ నడుపుకుంటూ ర్యాలీలో

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లిలో కాంగ్రెస్ భారీ ర్యాలీ

పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి వర్షంలోనే మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసి చూపించిందని అన్నారు.

మైలారం వద్ద ఇండస్ట్రియల్ పార్క్

ఈనెల 21న భూపాలపల్లి నియోజకవర్గ పర్యటనకు రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీతక్క, ఎంపీ కడియం కావ్య రానున్నారని ఎమ్మెల్యే సత్యనారాయణరావు తెలిపారు. శుక్రవారం భూపాలపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈనెల 21న గోరికొత్తపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించే ఎంపీడీవో, ఎమ్మార్వో కార్యాలయాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన, గాంధీనగర్, మైలారం గ్రామాల శివారులోని గుట్టల్లో సుమారు 50 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కు నిర్మాణ పనులకు శంకుస్థాపన, అక్కడే భారీ బహిరంగ సభ ఉంటుందని, పార్టీ శ్రేణులు, ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ సంపత్ రావు

హత్య కేసులో

ముగ్గురు అరెస్టు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : హత్య కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన వివరాలు వెల్లడించారు. పర్వతగిరి మండలం తురుకల సోమవారం గ్రామానికి చెందిన బానోతు బాలాజీ , బానోతు సిద్ధు, బానోతు శ్రీను రాంపూర్ అటవీ ప్రాంతంలో గుగులోత్ ప్రభాకర్ కు మద్యం తాగించి బండరాయితో కొట్టి చంపి అనంతరం పెట్రోలు పోసి తగలబెట్టారు. అయితే మృతుడు ప్రభాకర్ తన చెల్లెకు ఇవ్వాల్సిన 20 గుంటల భూమి ఇవ్వకుండా తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బంది పెడుతున్నాడని, దీంతో ప్రభాకర్ ను ఎలాగైనా చంపించాలని మృతుడి తండ్రి నరసింహస్వామి పథకం వేసి, అందుకు రూ.50వేలు ఇస్తానని బావమరిది బానోత్ బాలాజీ, అతడి కొడుకు సిద్ధూ, తమ్ముడి కొడుకు శ్రీనుతో ఒప్పందం చేసుకున్నారు. ఈ క్రమంలో పెళ్లి సంబంధం చూద్దామని చెప్పి గుగులోతు ప్రభాకర్ ను రాంపూర్ అటవీ ప్రాంతంలోకి తీసుకువచ్చి మద్యం తాగించి హత్య చేసి ఆపై పెట్రోల్ పోసి తగలబెట్టినట్లు ముగ్గురు నిందితులు ఒప్పుకున్నారు. ఈ మేరకు ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ కి పంపించినట్లు డీఎస్పీ సంపత్ రావు తెలిపారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

జూకల్ లో

కాంగ్రెస్ సంబురాలు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : రైతు రుణమాఫీపై హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం చిట్యాల మండలం జూకల్ గ్రామంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు సూర నరేందర్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చిత్రపటాలకు రైతులు కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ సుదర్శన్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక సురేష్, సీనియర్ నాయకులు బోయిన రవి, సమ్మిరెడ్డి, కుమార్ రెడ్డి, కన్నం కుమార్, కొమ్ము రవి, రమేష్, శీను, రాకేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ నిర్మూలనకు సహకరించాలి

డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి

అక్షరదర్బార్, మహాదేవపూర్: డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆయన విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం మహాదేవపూర్ పోలీస్ స్టేషన్లో మండల కేంద్రంలోని వ్యాపారస్తులతో, ప్రైవేటు సంస్థల నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని దొంగతనాలు జరగకుండా ఒకవేళ దొంగతనాలు జరిగిన నేరస్తులను వెంటనే గుర్తుపట్టేలా ఉంటాయని అందరూ కలిసికట్టుగా సీసీ

వ్యాపారులతో మాట్లాడుతున్న డీఎస్పీ

కెమెరాలు ఏర్పాటు చేసుకోగలిగితే నేరస్తులను త్వరగా గుర్తుపట్టవచ్చని ఆయన కోరారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాలలో డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి తో పాటు మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్, కళాశాల అధ్యాపకులు, వ్యాపారస్తులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఫైనాన్స్ కార్పొరేషన్

చైర్మన్ కు సన్మానం

అక్షర దర్బార్, పరకాల : తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య శుక్రవారం పరకాల పట్టణానికి వచ్చిన సందర్భంగా పరకాల కంటెస్టెంట్ ఎమ్మెల్యే ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్, నడికూడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకునే

చరిత్ర కాంగ్రెస్ పార్టీదే

కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి రవీందర్ రావు

అక్షర దర్బార్, నర్సంపేట : ఇచ్చిన మాట నిలబెట్టుకునే చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతిని ధి తక్కల్లపెల్లి రవీందర్ రావు అన్నారు. రుణమాఫీ సంబరా ల్లో భాగంగా శుక్రవారం మహేశ్వరంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు ఆధ్వర్యంలో సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నర్సంపేట సొసైటీ చైర్మన్ బొబ్బాల రమణారెడ్డి, వైస్ చైర్మన్ మెర్గు శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్లు బైరి జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

6 గ్యారంటీల అమలుకు కట్టుబడి ఉంది

- కాటారం మండల కాంగ్రెస్ పార్టీ కోశాధికారి నీలాల సమ్మయ్య

అక్షర దర్బార్, కాటారం: కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన 6 గ్యారంటీల అమలుకు కట్టుబడి ఉందని కాటారం కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి నీలాల సమ్మయ్య పేర్కొన్నారు. ఈ మేరు శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలకు సంబంధించిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక్కొక్కటిగా అమలుచేస్తూ ప్రజల చెంతకు తీసుకువస్తుందని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పథకం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సబ్సిడీతోపాటు రైతులకు రెండు లక్షల రుణమాఫీ ప్రకటించి అమలుపరిచిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో పాటు మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

నర్సంపేటలో స్వీట్లు పంచుతున్న కాంగ్రెస్ నాయకులు

పునరావాస కేంద్రానికి

తరలి వెళ్లండి

కాళేశ్వరం ఎస్సై చక్రపాణి

అక్షర దర్బార్, మహాదేవపూర్: భారీ వర్షాలకు ఓ కుటుంబం ఇంటి గోడ కూలడంతో పునరావాస కేంద్రానికి తరలి వెళ్లాలని కాళేశ్వరం ఎస్సై చక్రపాణి సూచించారు. గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి అన్నారం ఎస్సీ కాలనీకి చెందిన మాదరి నర్సమ్మ ఇల్లు గోడకూలి ప్రమాదకర స్థితిలో ఉండటంతో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా వెంటనే పునరావాస కేంద్రానికి వెళ్లాలని ఆ కుటుంబానికి ఎస్ఐ సూచించారు. ఎస్ఐ వెంట గ్రామ కార్యదర్శి తో పాటు గ్రామస్తులు ఉన్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

పరవళ్లు తొక్కుతున్న గోదావరి

- కాళేశ్వరం వద్ద నిండుకుండలా మేడిగడ్డ బ్యారేజ్
- లోతట్టు ప్రాంతాల ప్రజలకు అధికారుల హెచ్చరిక

అక్షర దర్బార్, మహాదేవపూర్: పవిత్ర పుణ్యక్షేత్రం దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరం వద్ద గోదావరి పరవళ్లు తొక్కుతోంది. గత ఐదు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రాణహిత నది ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో కాళేశ్వరం వద్ద గోదావరి నదిలో చేరి గంట గంటకు పెరుగుతూ శుక్రవారం 7.6 మీటర్ల ఎత్తున ప్రవహిస్తుంది. భక్తులు గోదావరి నదిలో స్నానమాచరించేందుకు ఎక్కువ లోతుకు వెళ్లకుండా అధికారులు జాలీలను ఏర్పాటు చేశారు. మేడిగడ్డ బ్యారేజ్ పూర్తి సామర్థ్యం 16.17 టీఎంసీలు కాగా బ్యారేజ్ కు ఇన్ ఫ్లో 3,10,080 క్యూసెక్కులు అవుట్ ఫ్లో 3,10,080 క్యూసెక్కుల నీటిని బ్యారేజ్ 85 గేట్లు ఎత్తి దిగువకు వదులుతున్నారు. కాగా బ్యారేజ్ వద్ద గోదావరి నదినిండుకుండలా మారి చూపర్లను ఆకట్టుకుంటుంది. దీంతో లోతట్టు ప్రాంతాలైన పలిమేల మండలంలోని పలు గ్రామాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు.

మేడిగడ్డ ప్రాజెక్టు ఆగేనా?

మరమ్మత్తులు చేసిన చోటే మరింత కృంగినట్లు అనుమానాలు

గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మేడిగడ్డ బ్యారేజ్ కృంగిపోయి అప్రతిష్టపాలు చేసింది. 7వ బ్లాక్ 20, 21వ పియర్ల వద్ద బ్యారేజ్ కుంగిపోగా ప్రస్తుత ప్రభుత్వం బ్యారేజ్ మరమ్మత్తులకు పూనుకుంది. గత ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు బ్యారేజ్ ఇన్ ఫ్లో 3,10,080 క్యూసెక్కులు ఉండగా బ్యారేజ్ వద్ద 85 గేట్లు ఎత్తి దిగువకు వదులుతున్నారు. అయితే వరద దాటికి గతంలో కుంగిన 7వ బ్లాక్ 20,21వ పియర్లు మరింత కృంగినట్లు తెలుస్తోంది. వరద ప్రవాహం మరింత పెరిగితే బ్యారేజ్ నిలుస్తుందా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

కాటారం-మేడారం రాకపోకలు బంద్

- కాటారం సబ్ డివిజన్లో దంచికొట్టిన వాన
- వాగులో కొట్టుకుపోయిన బొలెరో వాహనం

వరదలో కొట్టుకుపోతున్న బొలెరో వాహనం

అక్షర దర్బార్,కాటారం : కాటారం సబ్డివిజన్ పరిధిలో రెండు రోజుల నుండి ఎడతెరపి లేకుండా వర్షం దంచికొడుతుంది. దీంతో కాటారం, మహదేవపూర్, పలిమెల, మహాముత్తారం, మల్హర్ తడిసి ముద్దయ్యాయి. వర్షం దాటికి వాగులు, వంకలు పొంగి పొర్లుతుండగా మత్తడులు దుంకుతున్నాయి. దామెరకుంట –గుండ్రాతిపల్లి మార్గంలో అలుగువాగును దాటే క్రమంలో బొలెరో వాహనంలో వరద ఉధృతికి కొట్టుకుపోయింది. అలాగే కాటారం–పోతుల్వాయి మధ్య గల కల్వర్టు పైనుంచి వరద ప్రవహిస్తుండడంతో ఎస్సై మ్యాక అభినవ్ ఆధ్వర్యంలో సిబ్బంది హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. మహాముత్తారం మండలంలో పెద్దవాగు ప్రవహిస్తుండడంతో కాటారం–మేడారం రాకపోకలు నిలిచిపోయాయి. కొర్లకుంట వంతెనపై నుండి మహదేవపూర్కు చెందిన కారు అదుపుతప్పి పడిపోయింది. మల్హర్ మండలంలో మానేరు–చలివాగు ఉధృతికి రాకపోకలు బంద్ అయ్యాయి.

నిరాశ్రయులైన బాధితురాలు

భారీ వర్షాలకు కూలిన ఇంటి గోడ

అక్షర దర్బార్, మహాదేవపూర్: గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కాళేశ్వరంలో గంప గౌరయ్యకు చెందిన ఇంటి గోడ కూలింది. గోడ కూలిన సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం అందించాలని వారు కోరారు.

వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం మహదేవపూర్ మండలంలోని బొమ్మాపూర్ శివారు కోతకు గురైన మందిరం చెరువు కట్ట, బొమ్మపూర్ ఎస్సీ కాలనీలోని దూదేకుల ఒర్రె, ప్రాథమిక పాఠశాల, గ్రామపంచాయతీ భవనం, పెద్దంపేట వాగు వరద ఉధృతిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెరువులు, కుంటలపై నిరంతర నిఘా ఉంచాలని అన్నారు. కలెక్టర్ వెంట డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఉన్నారు.

డెడ్ లైన్ ఆగస్టు 15

- కాళోజీ కళాక్షేత్రం పనులు పరిశీలించిన కలెక్టర్ ప్రావిణ్య
- వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశాలు

అక్షర దర్బార్, హనుమకొండ: కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులను ఆగస్టు15 కల్లా పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను, నిర్మాణ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. హనుమకొండ బాలసముద్రంలో నిర్మాణంలో ఉన్న కాళోజి కళా క్షేత్రం పనులను శుక్రవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులు కొనసాగుతుండగా ఆయా పనులను గురించిన వివరాలను అధికారులను ఆమె అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, ఆగస్టు 15 నాటికి అన్ని పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. నిబంధనల మేరకు నిర్మాణ పనులు ఉండే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కాళోజీ కళా క్షేత్రంలోని ఏయే నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉన్నాయో వాటిని త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, కుడా పీఓ అజిత్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల కోసమే రుణమాఫీ డ్రామా

బీజేపీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్

అక్షర దర్బార్ సంగెం /గీసుకొండ : స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పేరుతో డ్రామాలాడుతోందని బీజేపీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్ ఆరోపించారు. రైతు రుణమాఫీలో రైతులను మోసం చేసినందుకా, ఖరీఫ్ ప్రారంభమై ఇన్ని రోజులైనా రైతులకు, కౌలు రైతులకు రైతు భరోసా ఎగ్గొట్టినందుకా?, వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఎగ్గొట్టినందుకా? కాంగ్రెస్ నాయకుల సంబురాలు అని ప్రశ్నించారు. రైతు రుణమాఫీ ఒకేసారి 2 లక్షలు చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి ఫస్ట్ విడత లక్ష లోపు చేయడం ఏంటని విమర్శించారు. 6 గ్యారంటీలను ఎలాంటి తిరకాసు పెట్టకుండా అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడగాలని లేకుంటే ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని హెచ్చరించారు.